క్లుప్తంగా

రేపు కంటి వైద్యశిబిరం

భానుపురి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డు ఉద్యోగుల సంఘం సూర్యాపేట కార్యాలయంలో వరంగల్‌కు చెందిన శరత్ మ్యాక్సి విజన్ లేజర్ కంటి హాస్పిటల్ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత కంటి వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు దండా శ్యాంసుందర్‌రెడ్డి, సుధగాని నాగేశ్వర్ రావులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు నిర్వహించే వైద్య పరీక్షలకు పెన్షనర్లు హెల్త్‌కార్డులను వెంట తెచ్చుకోవాలని కోరారు.

ఈదురుగాలుల వర్షం.. దెబ్బతిన్న పంటలు



నేలకొరిగిన వరి పైరు

ఆత్మకూర్(ఎస్) : శుక్రవారం రాత్రి వచ్చిన ఈదురుగాలుల వర్షానికి మండల పరిధిలోని ఏపూరు గ్రామంలో సుమారు 10 ఎకరాలకు పైగా వరి పొలాలు నేలకొరిగాయి. కోతకు వచ్చిన వరిపొలాలు నేలపాలు కావడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని కోరుతున్నారు.

నేడు ఐలమ్మ విగ్రహావిష్కరణ

అర్వపల్లి : నకిరేకల్–తానంచర్ల జాతీయ రహదారి వెంట జాజిరెడ్డిగూడెం శివారులో శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి రజక సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆదివారం ఆవిష్కరించనున్నట్లు శనివారం నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి తుంగతుర్తి ఎమ్మెల్యే సామేల్ హాజరవుతారని పేర్కొన్నారు.

కిరాణా దుకాణంలో చోరీ

ఆత్మకూర్(ఎస్): కిరాణా దుకాణంలో గుర్తుతెలియని వ్యక్తులు చొరబడి నగదు, మద్యం బాటిళ్లు ఎత్తుకెళ్లారు. ఈ ఘటన ఆత్మకూర్(ఎస్)మండల పరిధిలోని కోటినాయక్‌తండాలో శుక్రవారం రాత్రి జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కాల్‌బాష్‌సింగ్ తండాకు చెందిన జాటోత్ జ్యోతి కోటినాయక్ తండా సమీపంలోని ఎస్సారెస్పీ కాలువ సమీపంలో కిరాణా దుకాణం నిర్వహిస్తోంది. శుక్రవారం సాయంత్రం 8 గంటల సమయంలో దుకాణం మూసివేసి ఇంటికి వెళ్లింది. శనివారం ఉదయం దుకాణం తెరవడానికి రాగా షట్టర్ వంకర పోయి ఉండి సామాన్లన్నీ చిందరవందరగా పడి ఉండడంతో చోరీ జరిగినట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేసింది. రూ.10వేలు నగదు, మూడు మద్యం బాటిళ్లు ఎత్తుకెళ్లినట్లు బాధితురాలు పేర్కొంది. పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. జ్యోతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్టేషన్ హౌస్ ఆఫీసర్ రత్నావత్ శంకర్‌నాయక్ తెలిపారు.

డీటీఎఫ్ కమిటీ ఎన్నిక



నవీన్‌ప్రసాద్

తుంగతుర్తి : మండల కేంద్రంలో డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ (డీటీఎఫ్) మండల కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా కచ్చిగల్ల నవీన్‌ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా భీమరాజు వెంకటమల్లు, ఉపాధ్యక్షులుగా పి.కోటయ్య, వాణి, నరేందర్, కార్యదర్శులుగా సుజాత, ఎంఏ హకీం, సతీష్, సుధాకర్, కోశాధికారిగా ఎం.వెంకన్న, జిల్లా కౌన్సిలర్లుగా ఎం.మధు, వెంకట్‌రెడ్డిలను ఎన్నుకున్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

పెన్‌పహాడ్ : రేషన్ బియ్యాన్ని నూకలుగా మార్చి ఆటోలో తరలిస్తుండగా శనివారం పెన్‌పహాడ్ పోలీసులు పట్టుకున్నారు. ఎస్‌ఐ రవీందర్ తెలిపిన వివరాల ప్రకారం.. చివ్వెంల మండలం రామకోటితండాకు చెందిన ధరావత్ మల్సూర్ మూడు క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని నూకలుగా మార్చి సూర్యాపేటలో అమ్మడానికి ఆటోలో తరలిస్తుండగా వాహన తనిఖీల్లో భాగంగా పెన్‌పహాడ్ మండలం దూపహాడ్ గ్రామ శివారులో పోలీసులు పట్టుకున్నారు. ఆటోను సీజ్ చేసి మల్సూర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు. ఈ తనిఖీల్లో కానిస్టేబుళ్లు శ్రీకాంత్, రమేష్ పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబ సభ్యులకు పరామర్శ

తిరుమలగిరి : తిరుమలగిరి మండలం తొండ గ్రామానికి చెందిన నెమురుగొమ్ముల శ్రీధర్ రావు భార్య రజిత ఇటీవల మరణించారు. దీంతో మృతురాలి కుటుంబ సభ్యులను శనివారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యుడు నాయిని రాజేందర్‌రెడ్డి పరామర్శించారు. ఆమె చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో పీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాసరావు, సునీల్, శ్రవణ్, ఈవీ శ్రీనివాసరావు ఉన్నారు.



నివాళులర్పిస్తున్న వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి

అడుగుకో గుంత.. వానొస్తే బురద

- అధ్వానంగా మారిన గ్రామీణ అంతర్గత రహదారులు
- డ్రెయినేజీలు అస్తవ్యస్తం.. వీధుల్లోనే నిలుస్తున్న మురుగు
- ఇబ్బందులు పడుతున్న స్థానికులు



పులితండాలో నీళ్లు నిలిచి బురదమయంగా ఉన్న వీధి

చివ్వెంల : మండలంలోని పలు గ్రామాల్లో అంతర్గత రహదారులు అధ్వానంగా మారాయి. దీంతో మండల వాసులు ఇబ్బందులు పడుతున్నారు. చివ్వెంల మండలంలోని వాల్యతండా, పాశ్యానాయక్‌తండా, బద్యాతండా, ఎర్ర సూర్యాతండా, రోళ్లబండతండా, మల్యాతండా, వెంకట్‌తండా, రాజుతండా, పాండ్యానాయక్‌తండా, మోదిన్‌పురం తదితర గ్రామాల్లో అంతర్గత రహదారులు గుంతలతో నిండి బురదమయంగా మారి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

చిన్న వర్షానికే చిత్తడి..

చివ్వెంల మండలంలోని పలు గ్రామాల్లోని వీధులు చిన్నపాటి వర్షానికే చిత్తడిగా మారుతున్నాయి. రోడ్లు బురదమయంగా మారడంతో కనీసం కాలినడకన కూడా ఎటూ వెళ్లలేని పరిస్థితి నెలకొంటుంది. గుంతల్లో మురుగు నిలిచి ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎండా కాలంలో దుమ్ము, వర్షాకాలంలో బురదతో సహవాసం చేయాల్సి వస్తోందని వాపోతున్నారు.

కొరవడిన మురుగు కాల్వల నిర్వహణ..

పులితండా, జయరాం గుడితండా, లక్ష్మణ్‌నాయక్ తండా, అక్కలదేవిగూడెం, గుంపుల, బి.చందుపట్ల, ఐలాపురం, గాయంవారిగూడెం తదితర గ్రామ పంచాయతీల్లో మురుగు కాల్వల నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. దీంతో మురుగు నీరంతా రోడ్లపైకి చేరుతోంది. దుర్వాసన వస్తుండటంతో ప్రజలు అసౌకర్యానికి గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సీసీ రోడ్లు నిర్మించాలని, డ్రెయినేజీల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

సీసీ రోడ్లు నిర్మించాలి

తండాలోని వీధుల్లో సీసీ రోడ్లు నిర్మించాలి. వర్షాకాలం వస్తే గ్రామంలోని వీధుల్లో వర్షపు నీరు నిలిచి ఇబ్బందులు పడుతున్నాం. మురుగు నీరు నిల్వడంతో ఈగలు, దోమలు వృద్ధి చెందుతున్నాయి. వీధుల్లో దుర్వాసన వస్తోంది. అధికారుల స్పందించి సమస్యను పరిష్కరించాలి.

– వీరేష్ నాయక్, పులితండా

అధికారులకు విన్నవించాం

గ్రామంలోని కొన్ని విధుల్లో సీసీ రోడ్లు నిర్మించాలని అధికారులుకు విన్నవించాం. రోడ్లన్నీ బురదమయంగా మారుతున్నాయి. దీనివల్ల గుంతలు ఏర్పడి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలి.

– శ్రీనివాస్ నాయక్, రాజుతండా

మహిళలకు అవకాశాలు కల్పించాలి



మాట్లాడుతున్న బొప్పని పద్మ

సూర్యాపేట : మహిళలకు అన్ని రంగాల్లో అవకాశాలు కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మహిళా కూలీల రాష్ట్ర కన్వీనర్ బొప్పని పద్మ అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్‌లో నిర్వహించిన మహిళా కూలీల జిల్లా సదస్సులో ఆమె మాట్లాడారు. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడి ఉన్నారన్నారు. వ్యవసాయ రంగంలో పనిచేస్తున్న మహిళలకు కనీస వేతనం అమలు చేయాలని కోరారు. సదస్సులో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ములకలపల్లి రాములు, జిల్లా ఉపాధ్యక్షుడు పులుసు సత్యం, సోమపంగ జానయ్య, ఆరే రామకృష్ణారెడ్డి, ఉప్పలయ్య, వనం సోమయ్య, ఉయ్యాల పారిజాత, అందం వెంకటమ్మ, నాగమ్మ, కొండ భవాని, ధనలక్ష్మి పాల్గొన్నారు.

పిడుగుపాటుకు గేదె మృతి

తుంగతుర్తి : పిడుగుపడి గేదె మృతి చెందిన సంఘటన శనివారం రావులపల్లిలో చోటు చేసుకుంది. రావులపల్లి గ్రామానికి చెందిన తాడూరి సోమయ్య తన గేదెను ఇంటి సమీపంలో ఉన్న చెట్టుకు కట్టేశాడు. కానీ ప్రమాదవశాత్తు పిడుగు పడడంతో గేదె అక్కడిక్కడే మృతి చెందింది. ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు కోరుతున్నాడు.

ఆర్థికసాయం అందజేత

నూతనకల్ : మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు సాబాది వెంకట్‌రెడ్డి ఇటీవల మృతి చెందారు. దీంతో ఎమ్మెల్యే సామేల్ పంపించిన రూ. 50వేల ఆర్థికసాయాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చురుకంటి చంద్రారెడ్డి, పన్నాల మల్లారెడ్డి, బద్దం వెంకట్‌రెడ్డి, యాస శంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పశువులకు టీకాలు

అర్వపల్లి : మండల పరిధిలోని కాసర్లపహాడ్ గ్రామ పంచాయతీతోపాటు ఆవాస గ్రామాల్లో పశు వైద్య సిబ్బంది శనివారం పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ బి.అర్జున్, వీఎల్‌ఓ కేఎస్ఎస్. పద్మ, గోపాలమిత్రలు సురేందర్, లింగయ్య, అర్జున్, యాకయ్య, రైతులు పాల్గొన్నారు.

సాంస్కృతిక సారథి బృందం కళాజాతా



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న కళాకారులు

అర్వపల్లి : ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల జిల్లా టీం లీడర్ ఈర్ల సైదులు కోరారు. శనివారం కొత్తగూడెంలో తెలంగాణ సాంస్కృతిక సారథి ఆధ్వర్యంలో ప్రజలకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. మాదక ద్రవ్యాల నిషేధం, గంజాయి నియంత్రణ, పారిశుద్ధ్యం, ఆరోగ్యం, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై కళాప్రదర్శన న్విహించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు వెన్నెల నాగరాజు, ఎం. శంకర్, గడ్డం ఉదయ్, పి. శ్రీకాంత్, మేడిపల్లి వేణు, పి. ఉపేందర్, మంజుల, రాధ, స్రవంతి, శిరీష పాల్గొన్నారు.

బదిలీపై వెళ్లిన ఉద్యోగులకు సన్మానం



తుంగతుర్తి : బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

తుంగతుర్తి : వెంపటి ప్రాథమిక పాఠశాలలో పని చేసి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు భీమనపల్లి శ్రీనివాస్, పాలకుర్తి జ్యోతిలను శనివారం పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు శాలువాలు, పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం వెంకట్రామనర్సమ్మ, ఉపాధ్యాయులు పాలకుర్తి ఎల్లయ్య, మల్లేపాక రవీందర్, మంజుల, అనిల్‌కుమార్, మాధవి, నవీన్, భవాని, విక్రం, రమాదేవి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వెళ్లొద్దంటూ రోదించిన విద్యార్థులు..

ఉపాధ్యాయులు బదిలీపై వెళ్తుండటంతో పలువురు విద్యార్థులు రోదించారు. విద్యార్థుల రోదనలు చేసి ఉపాధ్యాయులు సైతం కంటతడిపెట్టారు.

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని మాచారం ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహించి ప్రమోషన్, బదిలీపై వెళ్లిన సావిత్రి, జక్కుల శ్రీనివాస్‌లను శనివారం పాఠశాలలో సన్మానించారు. అలాగే నూతనంగా వచ్చిన ఎస్జీటీ ఉపాధ్యాయుడు మిర్యాల హరికృష్ణను సన్మానించారు. మూడు నెలలు డిప్యూటేషన్ విధులు నిర్వహించిన రజియా సుల్తానాను సన్మానించారు. అనంతరం సావిత్రి విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు, పెన్సిళ్లు బహూకరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఎల్క చంద్రకళ, పీఆర్టీయూ జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు అల్లాడి సత్యనారాయణగౌడ్ పాల్గొన్నారు.

అర్వపల్లి : విద్యుత్ ఉద్యోగులు ప్రజల మన్ననలు పొందేలా పనిచేయాలని మండల విద్యుత్ ఏఈ వాస శ్రీకాంత్ కోరారు. సబ్ ఇంజనీర్ అనుములపురి గిరిబాబు, లైన్ ఇన్‌స్పెక్టర్లు జోయల్, ఎల్. వెంకటేశ్వర్లు, లైన్‌మెన్‌లు జి.శ్యాంసుందర్‌రెడ్డి, డి.పూర్ణయ్యలు ఇక్కడి నుంచి బదిలీ కాగా శనివారం స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్‌లో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలో విద్యుత్ సమస్యలు ఏర్పడకుండా బదిలీ అయిన సిబ్బంది ఎంతో కృషిచేశారని చెప్పారు. కార్యక్రమంలో నూతన లైన్ ఇన్‌స్పెక్టర్లు పాల్‌రాజ్, ప్రభాకర్, విద్యుత్‌సిబ్బంది పాల్గొన్నారు.



పెన్‌పహాడ్‌లో ఉపాధ్యాయులకు సన్మానం..



అర్వపల్లి : సబ్ ఇంజనీర్ గిరిబాబుకు సన్మానం..

సంక్షిప్త సమాచారం

ఇద్దరు దొంగల అరెస్ట్

సూర్యాపేట టౌన్: ఇళ్లలో దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు దొంగలను పోలీసులు అరెస్ట్ చేశారు. సూర్యాపేట పట్టణ పోలీస్ స్టేషన్‌లో డీఎస్పీ రవి వివరాలు వెల్లడించారు. పాత నేరస్తులైన గంపాల శ్యామ్‌తోపాటు, రెడపంగి వీరబాబు శనివారం సూర్యాపేటలోని కొత్తబస్టాండ్ వద్ద పోలీసులకు పట్టుబడ్డారు. వారిని విచారించగా.. పట్టణ పరిధిలోని నాలుగు ఇళ్లలో, చివ్వెంల పరిధిలోని ఒక ఇంట్లో చోరీకి పాల్పడినట్లు ఒప్పుకున్నారు. వారి నుంచి 3తులాల బంగారు ఆభరణాలు, 35 తులాల వెండి వస్తువులు రికవరీ చేసి వారిని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

నూతన ఉపాధ్యాయులకు అవగాహన

తుంగతుర్తి : మండలంలో నూతనంగా నియమితులైన ఉపాధ్యాయులకు శనివారం ఎంఈఓ బోయిని లింగయ్య అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయులు పాఠశాలలో చేపట్టాల్సిన బాధ్యతలు, తరగతి గది బోధన, పాఠశాల నిర్వహణ తదితర అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి వెంకట్‌రెడ్డి, ఉపాధ్యాయులు, సీఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సహాయకులకు శిక్షణ

ఆత్మకూర్(ఎస్) : మండల పరిధిలోని గ్రామాల తాగునీటి సహాయకులకు మండల పరిషత్ కార్యాలయంలో శనివారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ పాండు మాట్లాడారు. గ్రామాల్లో ప్రజలందరికీ స్వచ్ఛమైన నీటిని అందించాలని తెలిపారు. లీకేజీలు లేకుండా చూసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ హసీం, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రవికుమార్, ఎంపీఓ రాజేష్, ఏపీఓ ఈశ్వర్, నీటి పరిశీలన సిబ్బంది, ఆయా గ్రామాల తాగు నీటి సహాయకులు తదితరులు, పాల్గొన్నారు.

రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలి

మద్దిరాల : ప్రమాదంలో మృతి చెందిన గీత కార్మికులకు ప్రభుత్వం రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని జిల్లా గీత పనివారల సంఘం సహాయ కార్యదర్శి తొట్ల ప్రభాకర్ గౌడ్ అన్నారు. గీత కార్మిక సంఘం 67వ వారోత్సవాల్లో భాగంగా గ్రామంలో ఏర్పాటు సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రేసు జగదీష్‌గౌడ్, మూరగుండ్ల లక్ష్మయ్య, రేసు వెంకన్న, సాయిలు గౌడ్, ముత్తయ్యగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాల ఆవిష్కరణ

తిరుమలగిరి: ఈ నెల 25 నుంచి తెలంగాణలో మాల మహానాడు అధ్యక్షుడు సుధాకర్ చేపడుతున్న మాల మహానాడు పాదయాత్ర కరపత్రాలను శనివారం ఆ సంఘం నాయకులు తిరుమలగిరిలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. ఈ పాదయాత్రను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్, సందీప్, ఉదయ్, ప్రభుదాస్, ప్రకాష్, యాకూబ్, చిరంజీవి, దిలీప్, నర్సయ్య, వెంకన్న, అనిల్, మణికుమార్, శేఖర్, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలు వేయించాలి



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ అనసూయ

తిరుమలగిరి : చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని తిరుమలగిరి మున్సిపల్ చైర్‌పర్సన్ శాగంటి అనసూయ రాములు కోరారు. శనివారం తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డులో జాతీయ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. గర్భిణులు క్రమం తప్పకుండా ప్రభుత్వ ఆస్పత్రుల్లో పరీక్షలు చేయించుకోవాలని, డాక్టర్ల సలహాలు పాటించాలని సూచించారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే సహజ కాన్పులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ బిచ్చునాయక్, వైద్య సిబ్బంది కళమ్మ, బేబి, ధనమ్మ, దాసరమ్మ, పలువురు మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల పిల్లలకు వైద్యపరీక్షలు



బాలామృతం ప్యాకెట్లను పంపిణీ చేస్తున్న డాక్టర్

అర్వపల్లి : మండల పరిధిలోని కొమ్మాల, కోడూరు గ్రామాల అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు శనివారం మండల వైద్యాధికారి డాక్టర్ భూక్యా నగేష్‌నాయక్ ప్రత్యేక వైద్యపరీక్షలను నిర్వహించారు. పోషణ లోపం ఉన్న పిల్లలను గుర్తించి మందులు, బాలామృతం ప్లస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పిల్లల తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అనిత, హెల్త్ సూపర్‌వైజర్ లలిత, హెల్త్ అసిస్టెంట్లు అనంతుల సరస్వతి, విజయశాంతి, శ్రీనివాస్, అంగన్‌వాడీ టీచర్లు యశోద, విజయ, సునీత, రమణ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఐలమ్మ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ



తుంగతుర్తిలో చాకలి ఐలమ్మ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ చేస్తున్న రజక సంఘం నాయకులు

తుంగతుర్తి : తుంగతుర్తిలో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ విగ్రహ ఏర్పాటుకు రజక సంఘం నాయకులు శనివారం భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పూసపల్లి శ్రీనివాస్, పూసపల్లి యాదగిరి, వడ్లకొండ శ్రీనివాస్, భద్రయ్య, వెంకన్న, దశరథ, నాగరాజు, సోమయ్య, సత్తయ్య, నాగయ్య పాల్గొన్నారు.

విగ్రహ ఏర్పాటుకు రూ.25,116 విరాళం

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలో నేడు చాకలి ఐలమ్మ విగ్రహ ఏర్పాటు సందర్భంగా డీసీసీబీ మాజీ చైర్మన్ బీరవోలు సోమిరెడ్డి శనివారం విగ్రహం వద్ద నిర్వాహకులకు రూ 25,116 విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుడిపల్లి మధుకర్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు దాసరి సోమయ్య, బైరబోయిన మహరాజు, నర్సింగ వెంకటేశ్వర్లుగౌడ్, మరిపెల్లి సురేష్, అలువాల వెంకటస్వామి, గిరి, యాదగిరి, మురళి, తదితరులు పాల్గొన్నారు.

పెన్షనర్ల భవన నిర్మాణానికి రూ.50 వేల విరాళం



సుధీర్‌రెడ్డిని సన్మానిస్తున్న విశ్రాంత ఉద్యోగులు

తిరుమలగిరి : తిరుమలగిరిలో విశ్రాంత ఉద్యోగుల భవన నిర్మాణానికి తెలంగాణ స్టేట్ కమిషన్ సభ్యుడు సంకేపల్లి సుధీర్‌రెడ్డి శనివారం రూ.50 వేల విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల, పెన్షనర్ల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తుందని తెలిపారు. అనంతరం సుధీర్‌రెడ్డిని విశ్రాంత ఉద్యోగులు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగులు మండడి పద్మారెడ్డి, కాకి వెంకట్‌రెడ్డి, సుదర్శన్‌రావు, నర్సయ్య, దామోదరాచారి, సత్యనారాయణ, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు



అర్వపల్లి : పర్సాయపల్లిలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న డీఆర్‌డీఓ



నూతనకల్ : కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న పీఏసీఎస్ చైర్మన్



మద్దిరాలలో ఐకేపీ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న తహసీల్దార్ అమీన్‌సింగ్



చివ్వెంల : కుడకుడలో ఐకేపీ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న డీపీఎం ఆంజనేయులు



తుంగతుర్తి : కొత్తగూడెంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న గుడిపాటి సైదులు

పెన్‌పహాడ్ : రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ఆర్డీఓ వేణుమాధవ్ అన్నారు. శనివారం మహ్మదాపురం గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. మండల కేంద్రంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని తహసీల్దార్ లాలునాయక్ ప్రారంభించారు. గాజుమల్కాపురంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఇన్‌చార్జ్ సీఈఓ వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లాల్‌నాయక్, ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రావు, ఏపీఎం అజయ్‌నాయక్, ఏఓ అనిల్‌కుమార్, ఏఆర్ఐ ఆజీజ్ ఉన్నిసా, ఇన్‌చార్జ్ సీసీ ఆశా, సంఘబంధం అధ్యక్షురాలు నీరజ, వీబీకే విజయ, అంజలి, ఇందిరమ్మ, సుమతి, రమాదేవి, కొండేటి పవన్, భూక్య సందీప్ రాథోడ్, భూక్య శ్రీను తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : తాటిపాములలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం నిర్వాహకులు ప్రారంభించారు. ఖోక్యా తండాలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని తహసీల్దార్ హరిప్రసాద్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఇద్దయ్య, మల్లేష్, యాదగిరి, కృష్ణ పాల్గొన్నారు.

చివ్వెంల : రైతులు నాణ్యమైన ధాన్యం తెచ్చి మద్దతు ధర పొందాలని డీపీఎం ఆంజనేయులు అన్నారు. శనివారం కుడకుడ, మొగ్గయ్యగూడెం, తిమ్మాపురం, వల్లభాపురం, ఉండ్రుగొండ, మున్యానాయక్‌తండా, వట్టిఖమ్మంపహాడ్, వాల్యతండా, రోళ్లబండతండా గ్రామాల్లో ఐకేపీ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. పీఏసీఎసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేంద్రాలను చైర్మన్ మారినేని సుధీర్‌రావు ప్రారంభించారు. కార్యక్రమంలో ఏపీఎం సైదయ్య, సీసీలు వెంకన్న, ఉపేందర్, ఏఈఓ శైలజ పాల్గొన్నారు.

నాగారం : రైతులు ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యం తీసుకొచ్చి ప్రభుత్వం అందించే మద్దతు ధర పొందాలని ఏపీఎం శోభారాణి అన్నారు. శనివారం నాగారంలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీసీ రామయ్య, కడియం విజయ, సైదమ్మ, వెంకటమ్మ, ధనమ్మ, కడియం సతీష్, పాల్వాయి మల్లయ్య, రైతులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

అర్వపల్లి : రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని జాజిరెడ్డిగూడెం పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్ రెడ్డి అన్నారు. రామన్నగూడెం, కొమ్మాలలో శనివారం పీఏసీఎస్, ఐకేపీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు, సీఈఓ మేడబోయిన రామస్వామి, కార్యదర్శి నారాయణమూర్తి, అధ్యక్షురాలు ఆకుల రజిత, వీఓఏ శిగ యాదమ్మ, కుక్కడపు సైదులు, బి.ప్రవీణ్, వెంకట్ రెడ్డి, సుధాకర్, శ్రీనివాసు, సైదిరెడ్డి పాల్గొన్నారు.

జిల్లాలో 267 ధాన్యం కొనుగోలు కేంద్రాలు

వానాకాలం సీజన్‌కు సంబంధించి జిల్లాలో 267 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు డీఆర్‌డీఓ వీవీ అప్పారావు తెలిపారు. శనివారం పర్సాయపల్లిలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు, ఎంపీడీఓ పవన్‌కుమార్, మాజీ జెడ్పీటీసీ కొరపిడత అవిలయ్య, ఏపీఎం మల్లేష్, సంఘబంధం అధ్యక్షురాలు కుంభం అండాలు, వీఓఏ లక్ష్మి, గిర్దావర్ వెంకట్‌రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ జలంధర్‌రావు, సీసీ నగేష్, కార్యదర్శి స్రవంతి, కుంభం సోమయ్య పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లో రైతులకు మద్దతు ధర

నూతనకల్ : ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు మద్దతు ధర లభిస్తుందని పీఏసీఎస్ చైర్మన్ నాగం జయసుధసుధాకర్‌రెడ్డి అన్నారు. శనివారం చిల్పకుంట్లలో పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీఈఓ సమ్మెట వెంకటయ్య, బత్తుల నాగమల్లు, బాణాల మల్లారెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

తుంగతుర్తి : రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు అన్నారు. శనివారం తుంగతుర్తి, కొత్తగూడెం, వెంపటి, వెలుగుపల్లి, గొట్టిపర్తి, దేవునిగుట్టతండా, సంగెం, గుడితండా, గానుగుబండ గ్రామాల్లో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కార్యక్రమంలో తహసీల్దార్ దయానంద్, ఎంపీడీఓ శేషుకుమార్, ఆర్ఐలు శ్రీనివాస్, రవీందర్ రెడ్డి, ఏఈఓలు సాయిశృజన, జ్యోత్స్న, మహితారెడ్డి, సీసీలు యాదగిరి, నర్సింగనాయక్ పాల్గొన్నారు.

మద్దిరాల : రైతులు పండించిన ప్రతి గింజనూ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని తహసీల్దార్ అమీన్‌సింగ్ అన్నారు. శనివారం మద్దిరాల, రెడ్డిగూడెం గ్రామాల్లో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కుక్కడంలో ఏపీఎం మైసయ్య ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సత్యనారాయణరెడ్డి, ఏఈఓలు అనుషా, మనోహర్, ముత్యాల విజయ, రాధిక పరమేష, బాబు, శ్రవణ్‌కుమార్, తీగల వెంకన్న పాల్గొన్నారు.



పెన్‌పహాడ్ : మహ్మదాపురంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఆర్డీఓ వేణుమాధవ్



తిరుమలగిరి : తాటిపాములలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న నిర్వాహకులు



నాగారంలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఏపీఎం శోభారాణి